సంక్రాంతి సంబురాలు

హుజూరాబాద్/జమ్మికుంట/రామడుగు/చిగురుమామిడి: భోగి పండుగను ఆదివారం నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామున ఇళ్ల ముందు ముగ్గులు, భోగి మంటలు,గొబ్బెమ్మలను పెట్టి పూజలు చేశారు. పట్టణ శివారులోని రంగనాయకులగుట్ట వద్ద పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలో వేదబ్రాహ్మణులు తిరుమలేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఎడ్లబండ్లను అందంగా అలంకరించి ఆలయం చుట్టూ తిప్పారు. పట్టణంలోని సిద్ధార్థనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి బండ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు భోగి మంటలు వేశారు. మహిళలు నోముకొని వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పిల్లలకు భోగి పళ్లు పోసి ఆశీర్వదించారు. భోగి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో సందడిగా మారాయి. జమ్మికుంట పట్టణం, మండలంలోని గ్రామాల్లో భోగి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు ఇళ్ల ముందు రంగవల్లులు వేశారు. ఈసందర్భంగా వేదపండితులు డింగరి కృష్ణామాచార్యులు పండుగ విశిష్ఠతను వివరించారు. ఆయా గ్రామాల ప్రజలు భోగి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

రామడుగు మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు భోగి మంటలు వేశారు. పలు దేవాలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చిగురుమామిడి మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఆదివారం భోగి సందర్భంగా ఇంటింటా పిండివంటలు చేసుకున్నారు. అలాగే ఇళ్లముందు ముగ్గులు, ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలు పెట్టి నవధాన్యాలు పోశారు. ఈసందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. ఊర్లలో సందడి వాతావరణం నెలకొంది. ఏడాదిలో పన్నెండు సార్లు 12 రాశుల్లో సూర్యుడి సంక్రమణ జరుగుతుందని పూర్వికులు చెబుతుంటారు. అలాగే సూర్యుడు ధనూరాశి నుంచి మకర రాశికి ప్రవేశించే రోజును సంక్రాంతి పండుగను నిర్వహిస్తారు. కాగా ఆదివారం భోగి, సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగలు నిర్వహించుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలు ఉత్సుకత చూపడం విశేషం.



జమ్మికుంట: భోగి మంటలు వేస్తున్న వేదపండితులు



చిగురుమామిడి: ఇందుర్తిలో గంగిరెద్దుల విన్యాసాలు



రామడుగులో చిన్నారులు



జమ్మికుంట: ముగ్గు వేస్తున్న మహిళ

వైభవంగా గోదారంగనాథస్వామి కల్యాణం



జమ్మికుంట: గోదారంగనాథస్వామి కల్యాణం తిలకిస్తున్న భక్తులు



సుందరగిరిలో కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

జమ్మికుంట: పట్టణంలోని వెంకటాద్రినగర్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోదారంగనాథస్వామి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకులు డింగరి కృష్ణమాచార్యులు, వేణుగోపాలచార్యులు గోదాదేవి రంగనాథస్వామిని పట్టువస్త్రాలతో అలంకరించి, వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో భక్తులు స్వామివారి కల్యాణం తిలకించారు. అనతంరం ఆలయ కమిటీ చైర్మన్ ముక్క జితేందర్‌గుప్తా, దాతలు రావికంటి నర్సింహమూర్తి, భారతలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస్, కిషన్ పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం..

ఇల్లందకుంట: మండలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ గోదారంగనాయకుల కల్యాణం ఆలయ కార్యనిర్వాహక అధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధర్ ఆచార్యులు వేదమంత్రాల మధ్య కల్యాణం జరిపించారు. వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల శ్రీలత, మోహన్, ప్రవీణ్, రమేశ్ పాల్గొన్నారు.

సుందరగిరిలో అంగరంగ వైభవంగా

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ గోదాదేవిరంగనాథస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి స్వామివారి కల్యాణ మహోత్సవం జరిపించారు. గోవిందనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఉదయం సుప్రభాత సేవతో పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ గీకురు రవీందర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎనగందుల రవీందర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సంపత్ కుమార్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బుట్ల కవిత, ధర్మకర్తలు గుండెకారి మాధవ్, బొల్లబత్తిని మహేశ్, తాళ్లపల్లి కిరణ్‌కుమార్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంతెన మహేందర్, బొల్లం వెంకటలక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్లు కంది తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి రాజయ్యగౌడ్ పలువురు పాల్గొన్నారు. కల్యాణంలో పలువురు పుణ్యదంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

బండి సంజయ్‌కు ఘన స్వాగతం



సంజయ్‌కి స్వాగతం పలుకుతున్న నాయకులు



బీజేపీలో చేరిన ఏలేటి చంద్రారెడ్డి, అనుచరులు

హుజూరాబాద్: కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఆదివారం కొత్తకొండకు వెళ్తున్న సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు హుజూరాబాద్‌లో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా సంజయ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు రాజు, నాయకులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన ఏలేటి చంద్రారెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, శ్రీమానసాదేవి ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి సతీమణి ఏలేటి స్వప్న బీజేపీ గూటికి చేరారు. కరీంనగర్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆదివారం కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి వెంట 300 మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. బీజేపీలో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఉమ్మడి బెజ్జంకి మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్‌గా, కిసాన్ సెల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ వంటి పదవులు చేపట్టారు. 2013లో ఖాసీంపేట సర్పంచ్‌గా గెలుపొందిన ఏలేటి 2015లో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం 2019లో ఆయన సతీమణి ఏలేటి స్వప్న ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సార్‌కు నివాళి



జమ్మికుంట: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మాజీ అధ్యక్షుడు ఎమ్మెస్సార్ (ఎం. సత్యనారాయణరావు) జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రమేష్, ఎండీ సలీం, శ్రీనివాస్, నాగేంద్ర, సలీం, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎండీ ఇమ్రాన్, ప్రభుదాస్, రవి, శ్రీనివాస్, రాజమౌళి, మురళి పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెదిర గ్రామ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఎమ్మెస్సార్ జయంతినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, నాయకులు దేవేందర్, మారుతి, వీరయ్య, స్వామిదాస్, నర్సయ్య, మొండయ్య, ఎల్లయ్య, సంతోష్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

హుజూరాబాద్: కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు వెళ్లే భక్తుల కోసం హుజూరాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్లు డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం బస్టాండ్‌లో కొత్తకొండ జాతరకు వెళ్లే బస్సు సర్వీసును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉండకుండా 20 సర్వీసులను హుజూరాబాద్ బస్టాండ్ నుంచి రోజుకు 100 ట్రిప్పుల వరకు నడిపించనున్నామని, ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో వెళ్లనవసరం లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టీఐ 2 వీబీఆర్‌రెడ్డి, కంట్రోలర్ జి.ఎస్ రెడ్డి, సంతోష్, తిరుపతి, కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

చెరువులోకి నీటి విడుదల



నీటిని పరిశీలిస్తున్న నాయకులు, రైతులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామ ఊరచెరువులోకి మిడ్ మానేరు కుడి కాలువకు అనుసంధానంగా నిర్మించిన ఉపకాల్వ 8 నుంచి నీటిని ఆదివారం సర్పంచ్ కుమ్మరి సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్‌రెడ్డి విడుదల చేశారు. యాసంగి సాగుకు నీటి ఇబ్బందులు రాకుండా చెరువులోకి నీటిని విడుదల చేశామని తెలిపారు. ఈసందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ చెరువు సమస్యను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి నీటి విడుదల కృషి చేసిన నాయకులకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశం, రైతులు_ గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, మార్గం వీరస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గూడెపు చిన్న బాలవ్వ ఇటీవల గ్రామ బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆసుపత్రిలో దాదాపు రూ.50 వేలు ఖర్చు అయ్యాయి. గ్రామస్తులు రూ.20,100 పోగుచేసి ఆదివారం బాలవ్వకు అందజేశారు. గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు వాట్సాప్ మిత్రులు డబ్బుల జమచేసి అందిస్తున్నారు. గతంలో గూల్ల రాజు అకాల మృతిచెందగా రూ.2.10 లక్షలు అందించామని పిల్లి రమేశ్ తెలిపారు. బుర్ర హరీశ్ అనే యువకుడు రోడ్ ప్రమాదంలో గాయపడగా రూ. 1.10 లక్షలు సమకూర్చామన్నారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద కలిగినా సోషల్ మీడియాలో సమస్య ప్రస్తావించగా ప్రతి ఒక్కరూ స్పందించి సాయం చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాములోరి అక్షింతలు పంపిణీ



శంకరపట్నం: పూజలు చేస్తున్న భక్తులు



ఇల్లందకుంట:అక్షింతల పంపిణీలో ట్రస్టు సభ్యులు



చొప్పదండి: శోభాయాత్రలో రామభక్తులు

చొప్పదండి: పట్టణంలోని శ్రీరామ భక్తులు ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకొని ఏపీలోని తిరుపతి పట్టణంలో జరిగే కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో పాల్గొనే రామభక్తులు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌కు తరలివెళ్లారు. ఏడు కొండలపై ఏడు రాత్రులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల శాఖ అధ్యక్షుడు క్రిష్ణ, ఆనందం, సుధాకర్, మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి, కొత్తపల్లి లక్ష్మణ్ బాబు, చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, చిలుకనూరి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో శ్రీరామ భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం అయోధ్య శ్రీరాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి శ్రీరాముల వారి అక్షింతలను మేళతాళాలతో ఊరేగింపుగా ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. మహిళలు మంగళహారతులతో స్వామివారి అక్షింతలకు స్వాగతం పలుకుతూ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పలు కులసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని గద్దపాక, కన్నాపూర్ గ్రామాలలో ఆదివారం ఆయోధ్య రాములోరి అక్షింతలను ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. మహిళలు రాములోరి చిత్రపటం, అక్షింతలకు మంగళహారతులతో స్వాగతం పలికి స్వీకరించారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయానికి ప్రజలందరూ ఇంటివద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో కార్యక్రమం వీక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, జైపాల్, శంకరయ్య, శ్రీనివాస్, మల్లేశం, అరవింద్, వీరస్వామి, సతీశ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని భోగంపాడు గ్రామంలో శ్రీ రామతీర్థ క్షేత్రట్రస్టు సంయోజక్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు అయోధ్య బాలరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. అనంతరం శ్రీరాముని చిత్రపటంతో వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో డింగరి రవికుమార్, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి, సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామడుగు: వెదిరలో రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో శ్రీరామభక్తులు

కేసు నమోదు

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో ముద్దమల్ల తరుణ్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన కొయ్యడ సిద్ధార్థ్ అలియాస్ స్టీఫెన్ అనే యువకుడు దాడి చేయడంతో తరుణ్‌కు గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఈ నెల 13న గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తరుణ్ ఉండగా సిద్ధార్థ్ అక్కడికి వెళ్లి అకారణంగా బూతులు తిడుతూ తన చేతికున్న కడియంతో కన్ను, ముక్కుపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైయిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

మద్యం పట్టివేత...

మండలంలోని పోతిరెడ్డిపల్లిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. పక్కా సమాచారంతో తనిఖీ చేయగా రూ.5,300 విలువ గల మద్యం లభించడంతో కేసు నమోదు చేశామని, గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటింటికీ స్వీట్లు పంపిణీ

తిమ్మాపూర్: సంక్రాంతి సందర్భంగా తిమ్మాపూర్ గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము ఆదివారం స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వచ్చిన తొలి పండుగ కావడంతో నాయకులు పోలు రమేశ్, రాము ప్రత్యేకంగా స్వీట్లు తయారు చేయించారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



స్వీట్లు పంపిణీ చేస్తున్న రాము, రమేశ్

క్యాలెండర్ ఆవిష్కరణ

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తికి చెందిన లక్ష్మీచారిటబుల్ ట్రస్టు 2024- క్యాలెండర్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఆదివారం తన స్వగృహంలో క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఇరవై ఏళ్లుగా జర్నలిస్టు గాదె రఘునాథరెడ్డి తల్లి లక్ష్మీ పేరుమీద చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కాగా రఘునాథరెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ గీకురు రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బద్దం నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు గునుకుల రాజేశ్వర్‌రెడ్డి, గట్టు పర్శరాములు, ర్యాకం అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మోసపోయిన వ్యక్తి వివరాలు తెలుపుతున్న ఏసీపీ

జమ్మికుంట: మాయమాటలతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు. సెల్‌ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలచి, లోన్, ఉద్యోగాల ఎస్ఎంఎస్‌లతో మోసాలకు పాల్పడే ఆస్కారం ఉందని, డిపాజిట్, జీఎస్టీ పేరుతో డబ్బులు వసూల్ చేయాలని చూస్తారని వివరించారు. అలాంటి సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుందని, రూ.1.23 లక్షలు ఓ వ్యక్తిపోగొట్టుకున్నాడని, అందరూ ప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ బొర్పటి రమేశ్, ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గంగాధర: మండలంలోని కోట్లనర్సింహులపల్లి గ్రామంలో వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గంగాజల సేకరణ, ధ్వజశోభాయాత్ర, ధ్వజారోహణ, మంటప ప్రవేశం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, అంకురార్పణ, కళశస్థాపన, హోమం, తీర్థప్రసాదాలవితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక సర్పంచ్ తోట కవితా మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

విజేతలకు బహుమతుల ప్రదానం



మానకొండూర్‌రూరల్: మండలంలోని ఊటూర్‌లో ప్రగతి మిత్రబృందం ఆధ్వర్యంలో బాల్యమిత్రుడు దూడం ప్రకాశ్ జ్ఞాపకార్థం ఆదివారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. విన్నర్ శ్రీరాముల శ్రీకాంత్, రన్నర్‌రప్ ప్రగతి మిత్ర సంక్షేమ సంఘం టీం సభ్యులకు స్థానిక సర్పంచ్ సుదర్శన్ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ గోపు మమత, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.